సొంత భవనం నియమించాలి

తానూర్, జూలై, 9 : ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం నియమించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు జవారే రాహుల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సందర్శించి, విద్యార్థులతో కళాశాలలో ఉన్న సమస్యలను గుర్తించి విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ఖానాపూర్, జూలై 9: ఖానాపూర్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా ఖానాపూర్, కడెం, పెంబి, మమడ, దస్తురాబాద్ మండలాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుదని ఏడీఏ కేశెట్టి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో 132 కేవీ మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 8:30 నుంచి 9:30 వరకు ఆయా మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు సహకరించాలని కోరారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తప్పనిసరి

దస్తురాబాద్, జూలై 9 : ఆరోగ్యంపై తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అధికారులు సూచించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీటీచర్లు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఐఎఫ్‌టీయూ ధర్నా

దస్తురాబాద్, జూలై 9 : తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియాన్ (ఐఫ్‌టీ యూ) ఆధ్వర్యంలో నేడు(బుధవారం) కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే బీడీ కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ డివిజన్ నాయకులు ముంజం దేవేందర్ అన్నారు. మండలంలోని ఆకొండపేట గ్రామంలో మంగళవారం బీడీ కార్మికుల ధర్నా కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు కామెర శాంత,కూచనపెల్లి విజయ, పద్మ, నర్సవ్వ, అనిత, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

దస్తురాబాద్, జూలై 9 : విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈ ఆయన వెంట హెచ్‌ఎం శ్రీనివాస్,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తలమడుగు, జూలై 9 : ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తాజామాజీ జడ్పీ టీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో బీసీ సంఘం, రెడ్డి, సంఘం, అంబేద్కర్, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. వారిని శాలువాలతో సన్మానించారు.

ఆధ్యాత్మికతోనే ప్రశాంతత

బోథ్, జూలై 9 : ఆధ్యాత్మిక మార్గంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఘన్పూర్‌లో కొలువుదీరిన సేవాలాల్ జగదాంబ దేవి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, అసెంబ్లీ యూత్ అధ్యక్షులు బద్ధం పోతారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు

నార్నూర్, జూలై 9 : గాదిగూడ మండలం డొంగర్‌గావ్ గ్రామంలో ఆరోగ్య విస్తరణ అధికారి పవార్ రవీందర్ వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు చేస్తూ అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ హెల్త్ అసిస్టెంట్ సురేశ్,ఆశా కార్యకర్త కుమ్ర సీతాబాయి,అంగన్‌వాడీ టీచర్ కుమ్ర రామ బాయి ఉన్నారు.

వినతి పత్రం అందజేత

ఉట్నూర్, జూలై 9 : ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గుస్సాడి గుట్టలో ఘనంగా నిర్వహించేలా చూడాలని రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెందోర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో సమగ్ర గిరిజన సంక్షేమశాఖ ప్రాజెక్టు అధికారి ఖుష్బూగుప్తాకు మంగళవారం పలు అంశాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి మంగం విషంరావు ఉన్నారు.

నేడు మున్నూరుకాపు సంఘ భవన ప్రారంభోత్సవం

బోథ్, జూలై 9 : సోనాలలో రూ.1.30 కోట్ల నిధులతో నిర్మించిన మున్నూరుకాపు సంఘ భవనం ప్రారంభోత్సవానికి బుధవారం ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేశ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరవుతున్నట్లు బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి సభ్యులు దండే విఠల్, మాజీ మంత్రి జోగు రామన్న, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తు మల్లేష్, కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ హాజరవుతున్నట్లు తెలిపారు.

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

ఉద్యోగులను, లక్కీడ్రా ద్వారా ఎంపికైన ప్రయాణికులను సన్మానిస్తున్న డీఎస్పీ, ఆర్ఎం

ఎదులాపురం, జూలై 9 : ఆర్టీసీలోనే సురక్షిత ప్రయాణం చేయవచ్చని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఆధ్వర్యంలో ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాల కార్యక్రమాన్ని ఆర్టీసీ డిపోలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రయాణికులకు ఇతర వాహనాలలో ప్రయాణం చేయవద్దని అన్నింటిక ంటే ఆర్టీసీ బస్సు సురక్షితమన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, దసరా పండుగా సందర్భంగా లక్కి డ్రాద్వారా ఎంపికైన విజేతలకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో మెమోంటోలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్, డిప్యూటీ ఆర్ ఎంలు ఎస్ ప్రణీత్, ప్రవీణ్‌కుమార్, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల్, ఆసిఫాబాద్ మేనేజర్లు కల్పన, ప్రతిమరెడ్డి, రవీందర్‌నాథ్, విశ్వనాథ్, పర్సనల్ ఆఫీసర్ గిబ్ల, ఆదిలాబాద్ ఎంఎఫ్ శ్రీకర్, ఆర్ఎం ఆఫీసర్ సీఐ కిరణ్, ఆర్టీసీ ఉద్యోగులు, విజేతలు ఉన్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఈవో సుభాష్

భైంసా టౌన్, జూలై 9 : మండలంలోని దేగాం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఈ నెల 4వ తేదీన గురువారం మధ్యాహ్నం భోజనం తినడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎంఈవో సుభాశ్ అన్నారు. మంగళవారం ఎంఈవో పాఠశాలను సందర్శించి విద్యార్థులు ,తల్లిదండ్రుల అభిప్రాయం తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించడం లేదని విద్యార్థులు తెలిపారు. భోజనం నాణ్యత, రుచి లేకపోవడం, సరిపడా వడ్డించక పోవడంతో కడుపునిండా తిన లేక పోతున్నామని తెలిపారు. శానిటైజేషన్ నిర్వహణ సరిగా లేదని అన్నారు.అంతకుముందు ఎంఈవో దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుసుకున్నారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. పాఠశాల ముందు తల్లిదండ్రులు, విద్యార్థులు ఫుడ్ పాయజన్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. నాలుగు ఐదు రోజులలో స్కూల్ కమిటితో సమావేశం నిర్వహించి, నీటి సమస్యను పరిష్కరించి, తగిన చర్యలు తీసుకుంటామని ఎంఈవో తెలుపడంతో తల్లిదండ్రులు శాంతించారు.

ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్'

పల్లె దవాఖాన ప్రారంభించిన అనంతరం సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే

ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

కుబీర్, జూలై 9 : ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ (ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన ఏబీపీఎంజేఏవై) పథకంతో బీమా పరిధిలోకి తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. మండలంలోని పార్డి(బీ) గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.16లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను ఆయన మంగళవారం ప్రారంభించారు. స్థానిక హైస్కూల్‌లో సైన్స్ ల్యాబోరేటరీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.5లక్షల కవరేజీతో పాటు ఆర్థికంగా వెనకబడిన వారు ఆరోగ్య సంరక్షణ సేవలను పొందేందుకు వీలుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇక్కడ డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో ఇద్రిష్‌ఘోరి, సీహెచ్‌వో గిరిబాబు, వైద్యులు డాక్టర్ అవినాశ్, మతీనుల్లా, ప్రణయ్, వసుంధర, మాజీ ఎంపీపీలు బొయిడి విఠల్, వడ్నం జ్యోతి నాగేశ్వర్, మాజీ జడ్పీటీసీ వి.రేఖా మోహన్, మాజీ వైస్ ఎంపీపీ శంకర్, ఏశాల దత్తాత్రి పాల్గొన్నారు.

ఈ బడుల పరిస్థితి ఏమిటి?

కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు రాలేని పరిస్థితి

పొన్నారి ప్రాథమిక పాఠశాల

తాంసి, జూలై 9 : భీంపూర్ మండల సరిహద్దు గుబ్‌డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. అయితే ఈ బడికి వేరే ఉపాధ్యాయులెవరూ బదిలీ ఆప్షన్ పెట్టుకోలేదు. దీంతో రిలీవర్ ఉపాధ్యాయులు వచ్చే వరకు అక్కడి బదిలీ ఉపాధ్యాయులు కదలలేని పరిస్థితి. ఈ బడి తర్వాత సార్లు లేక మూతపడే పరిస్థితి లేకపోలేదు. అలాగే కరంజి(టీ) ప్రాథమికపాఠశాలలో హెచ్‌ఎంతో సహా ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. అలాగే మండలంలోని తాంసి(కె), బెల్సరి రాంపూర్, కామట్‌వాడ, గోముత్రి, ధనోర, అర్లి(టీ), అంతర్గాం, రాజులవాడి బడుల పరిస్థితి అగమ్యగోచరంగానే ఉంది. ఇక తాంసి మండలంలోని జామిడి, పొన్నారి, బండల నాగాపూర్ గిరిగాం పాఠశాలల నుంచి ఉపాధ్యాయలు బదిలీ అయ్యారు. ఉద్యోగోన్నతిపొందిన ఉపాధ్యాయులు తమకు నామ మాత్రంగానే ఉద్యోగోన్నతి ఇచ్చినట్లయిందని వాపోతున్నారు. రో డ్లు బాగా లేక కూడా మారుమూల బడులకు సార్లు రావడానికి ఇష్టపడడం లేదు. కొత్త టీచ ర్ నియమకాలు, వలంటీర్ల నియామకం జరి గే వరకు పరిస్థితి ఇలాగే ఉండనున్నట్లు తెలుస్తుంది.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సైదా రావు

దస్తురాబాద్, జూలై 9 : సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడవద్దు అని ఖానాపూర్ సీఐ సైదా రావు అన్నారు. మండలంలోని మున్యాలగూడెం గ్రామంలో మంగళవారం పోలీసు కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తు, వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్లను కట్టించారు. ఈ కార్యక్రమానికి సీఐ సైదా రావు హాజరై ప్రజలకు అవగాహన కల్పించారు. శాంతి భద్రత పరిరక్షణ కోసం, నేరాల నియంత్రణ కోసమే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలీసు కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత నంబర్, మెసేజ్‌లు వచ్చిన, ఓటీపీలు చెప్పుమన్న చేప్పవద్దు అని సూచించారు. గ్రామంలో ముమ్మరంగా చేసిన తనిఖీల్లో 89 ద్విచక్రవాహనాలను, 3 ఆటోల పత్రాలను పరిశీలించారు. ఇక్కడ ఖానాపూర్ ఎస్ఐ లిం బాద్రి, దస్తురాబాద్, పెంబి ఎస్ఐ శంకర్, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

ఎదులాపురం, జూలై 9 : ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడు పొట్టిపెల్లి రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నేతాజీచౌక్‌లో నిర్వహించారు. ముందుగా వివేకానంద, సరస్వతి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం జెం డాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు రాళ్లబండి మహేందర్, వెంకటేష్, సురేందర్, జిల్లా కన్వీనర్ అక్షయ్, ప్రస్తుత కార్యకర్తలు మహేష్, నిఖిల్, ఉదయ్, విఘ్నేష్ ఉన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ఎదులాపురం, జూలై 9 : రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు లక్ష్మారెడ్డి, పడగంటి కిష్టయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాల కోసం 913390 0098, 9133900054 లకు సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు టిఫిన్ బాక్స్‌లు పంపిణీ

ఇచ్చోడ(సిరికొండ), జూలై 9 : సిరికొండ మండలకేంద్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళ్లెం భూమారెడ్డి హాస్పిటల్ ఎండి డాక్టర్ కళ్లెం వెంకటరెడ్డి సహకారంతో మంగళవారం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఎక్బాల్ టిఫిన్ బాక్స్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థు లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

నిర్మల్ అర్బన్, జూలై 9 : నిర్మల్ పట్టణంలోని విజయనగర్ కాలనీ–మహదేవపురం కాలనీలోని శివాలయంలో దొంగతనం చోటు చేసుకుంది. ఆలయంలోకి చేరిన దొంగలు హుండీని పగులగొట్టి హుండీలో ఉన్న దాదాపు రూ.10 వేల నగదు, ఇతర సామాగ్రిని దోచుకెల్లారు. మంగళవారం ఉదయం ఆలయానికి వచ్చిన సిబ్బంది వెంటనే కమిటీ సభ్యులకు తెలుపగా పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరకున్న పోలీసులు ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయంలో సీసీ పుటేజ్‌లను పరిశీలించారు. సీసీ కెమరాలో నమోదైన దృశ్యాల ఆధారంగా నింధితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

నార్నూర్, జూలై 9 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మం గళవారం డీఐఈవో రవీందర్‌కుమార్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. కళాశాలలో తరగతి గదులు, లైబ్రరీ మరియు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భవి ష్యత్‌లో ఉన్నత శిఖరాలను ఆధిరోహించా లంటే కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మహేందర్‌కుమార్, సూపరింటెండెంట్ మోసిన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే ఉన్నారు.

పారిశుధ్యపనుల పరిశీలన

బజార్‌హత్నూర్, జూలై 9 : మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో అతుల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భీమన్న కాలనీలో చేపడు తున్న పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు.

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

వైద్యుడి కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

వైద్యుడి గదిలో 10:30 గంటలకు ఖళీగా ఉన్న కూర్చి

పెంబి, జూలై 9 : పెంబి పీహెచ్‌సీని మంగళవారం నమస్తే తెలంగాణ ఉదయం 10 గంటలకి సందర్శించగా ఒక్క స్టాఫ్‌నర్స్ మాత్రమే ఉన్నారు. 10:15 నిమిషాలకు మరో స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్ వచ్చారు. అంతకు ముందే సీజనల్ వ్యాధులతో బాధపడుతూ పెంబి బాలిక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, మందపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు వైద్యుడి కోసం ఎదురుచూస్తున్నారు. 10:30 సమయం దాటిన మెడికల్ ఆఫీసర్ రాకపోవడంతో ఫార్మసిస్టు మందులు ఇచ్చి పంపించారు. 11 గంటలకు హాజరైనా మెడికల్ ఆఫీసర్‌ను వివరణ కోరగా ఖానాపూర్‌లో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో పాల్గొనడంతో సమయానికి రాలేదని తెలిపారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ పెంబి ఆశ్రమ పాఠశాల, మందపల్లి కేజీబీవీ పాఠశాలలో పర్యటించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొహర్రం వేడుకలు ప్రారంభం

ఇచ్చోడ, జూలై 9 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో హిందూ, ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహ్రం పండగ నెలవంక దర్శనం అవ్వడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు పది రోజులు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. చంద్రవంక దర్శనం ఇవ్వడంతో ముతావలిలు, పీర్ల చావిడి ముందు పీర్లను ప్రతిష్ఠించారు.

రక్తదాన శిబిరం

జైనథ్(బేల), జూలై 9 : బేల మండల కేంద్రంలో ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మాడవార్ హరీశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సేవలో సైతం ఏబీవీపీ ముందుంటుందన్నారు.

కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి

ఎంపీ నగేశ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నగేశ్

గుడిహత్నూర్, జూలై 9 : కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి జరుగుతుందని ఆదిలాబాద్ ఎంపీ జి నగేశ్ అన్నారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలో మంగళవారం విజయోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశాభివృద్ధికి గ్రామాలే మూల స్థంబాలలాంటివని ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామపంచాయతీలకే నిధులను విడుదల చేస్తూ పారిశుధ్య నిర్వహణ, ఈజీఎస్ ద్వారా గ్రామపంచాయతీ భవనాలు, సీసీ రోడ్లు, మురికికాలువలు, రైతు వేదిక భవనాలు, చెత్త తొలగించడా నికి ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టరు మంజూరు చేసి పల్లెలను పరిసరాల పరిశుభ్రతకు ఉపయోగిస్తున్నారని కేంద్ర ప్రభుత్వ పథకాలను ఎంపీ గుర్తు చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఐక్యతగా ఉండి బీజేపీ సత్తాను చాటాలని పిలుపు నిచ్చారు. పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. మండల నాయకులు ఎంపీకి శాలువకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, జిల్లా, మండలనాయకులు కెంద్రె లక్ష్మన్, రాజు, మాధవ్‌రావ్ ఆమ్టే, పాండురంగ్, కెంద్రె శివాజీ, నాగర్‌గోజే భరత్, జగన్, కుంట నారాయణ, వామన్ గిత్తె, శత్రుఘన్ సాబ్లె, కేశవ్ గిత్తె పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వన మహోత్సవం

బోథ్ : మొక్క నాటుతున్న ఏపీవో జగ్దే రావ్

బోథ్, జూలై 9 : మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. మంగళవారం బోథ్– కిన్వట్ అంతరాష్ట్ర రహదారి వెంబి రెవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటారు. గుల్‌మోర్, కానుగ, సీమతంగెడు మొక్కలు నాటారు. ఏపీవో జగ్దేరావ్ దగ్గరుండి మొక్కలు నాటించారు. 33 జీపీల పరిధిలో ఎవెన్యూ ప్లాంటేషన్, హరితవనాలు, కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో భాగంగా ఇప్పటి వరకు 8800 మొక్కలు నాటినట్లు ఏపీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యారెడ్డి, ఎఫ్ఏ రాం సింగ్, కూలీలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

భైంసా, జూలై 9 : మొక్కలను నాటి సంరక్షించాలని ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పట్టణ పోలీస్‌స్టేషన్ వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల రాబోయే తరాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈయన వెంట సీఐ రాజారెడ్డి, ఎస్సై షరీఫ్, ఏఎస్సై తారాచందు, సుదర్శన్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

ఖానాపూర్ టౌన్, జూలై 9 : ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. మంగళవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల అవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు గేయలత, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తురాబాద్,జూలై 9 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ అన్నారు. మండలంలోని ఆకొండపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె మొక్కలను నాటారు. ఆమె వెంట అంగన్వాడీ టీచర్ డాకురి రాజమణి, ఆయా, పిల్లలు, తదితరులు ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న డీఎంహెచ్‌వో

నిర్మల్ చైన్‌గేట్, జూలై, 9 : వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని మంజులాపూర్ పలు ప్రాంతాలను ఆయన సందర్శించారు. కాలనీలలో ఇండ్లలోని నీటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి డా. రవిందర్‌రెడ్డి, డీపీఎంవో రాజేశ్వర్, డిప్యూటి పీఎంవో వేణురావు, ఎస్‌యూవో సునిత, హెచ్.ఎస్. సుమ తి, ఏఎన్‌ఎం శోభారాణి, వైద్యసిబ్బంది ఉన్నారు.

ఆరో గ్య కేంద్రం తనిఖీ

నార్నూర్, జూలై 9 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ్‌కుమార్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉంటాయని,గ్రామాల్లో అపరిశుభ్రత లోపించకుండా,శుభ్రతను పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి రాంబాబు,హెచ్ఈవో చౌహాన్ నాందేవ్, పీహెచ్‌ఎన్‌వో సుశీల,హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాశ్,సత్యవ్వ,వైద్య సిబ్బంది ఉన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ, జూలై 9 : వర్షాకాలం నేపధ్యంలో ప్రబలే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాగర్ అన్నారు. మంగళవారం మండలంలోని పొన్న గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు క్యాంపులో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్, జూలై 9 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.శిల్ప అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నహత్నూర్ గ్రామంలో వైద్యాశిబిరాను ఏర్పాటు చేసి గ్రామస్తులకు సీజనల్ వ్యాదుల పట్ల అవగహన కల్పించారు. చుట్టు ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కార్యాక్రమంలో సూపర్‌వైజరు సుశీల, హెల్త్ అసిస్టెంట్ రమేష్, ఏఎన్‌ఎంలు ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి కట్టలు దగ్ధం

లోకేశ్వరం, జూలై 9 : మండలంలోని వట్టోలి గ్రామంలో సోమవారం రాత్రి విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్‌సర్క్యూట్‌తో ఆ గ్రామానికి చెందిన సురేష్‌కు సంబంధించిన 100 గడ్డి కట్టలు కాలిబూడిదయ్యాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గడ్డి కట్టలు కాలిపోయినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి

ఎదులాపురం, జూలై 9 : పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు అన్నేలా వసంత్ ఇటీవల ప్రమాదవశాత్తు కాళుకి సర్జరీఅయింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న మంగళవారం వసంత్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాజన్న, నాయకులు అశోక్,బట్టు, సతీష్, గోపాల్ ,మౌర్య సురేందర్ తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జి ప్రభుత్వ ప్లీడర్‌గా నరేందర్

ఎదులాపురం, జూలై 9 : జిల్లా కేంద్రానికి చెందిన జే.నరేందర్‌ను ప్రభుత్వ న్యాయవాధిగా నియమిస్తూ కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకు ప్రభుత్వ ప్లీడర్లుగా పనిచేసిన వారిని తొలగించి కొత్తగా ఇన్‌చార్జి ప్లీడర్లను నియమించడంలో భాగంగా ఈ నియామకం జరిింది.

సొంత నిధులతో రోడ్డు వేయించిన కౌన్సిలర్

నిర్మల్ అర్బన్, జూలై 9 : మున్సిపల్ నిదులు రావడంలో ఆలస్యమవుతుందని గ్రహించి వర్షాకాలంలో కాలనీ వాసుల ఇబ్బందులను తీర్చేందుకు ఓ కౌన్సిలర్ రూ.3 లక్షల నిధులతో కాలనీ వాసులకు సీసీ రోడ్డును వేయించారు. పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలోని ఇరుకైన కాలనీలో సరైన రోడ్డు లేక కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను గ్రహించి సీసీ రోడ్డును కౌన్సిలర్ తౌహీద్ ఉద్దీన్ వేయించారు. సొంత నిదులతో సీసీ రోడ్డు వేయించిన కౌన్సిలర్‌ను కాలనీ వాసులు అభినందించారు.

నిరుపేదల పెన్నిధి మంత్రి సీతక్క

ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

ఉట్నూర్, జూలై 9 : నిరుపేదల పెన్నిధి మంత్రి సీతక్క అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్, కాంగ్రెస్‌పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.